

ఉమ్మడి జిల్లాలో ఆరు కొవిడ్ కేసులు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 11: ఉమ్మడి జిల్లాలో కరోనా విజృంభిస్తోంది. పండుగ సెలవుల నేపథ్యంలో గురువారం జిల్లాలో ఆరు కరోనా కేసులు నమోదైనట్లు కర్నూలు జీజీహెచ్ కరోనా నోడల్ ఆఫీసర్ డాక్టర్ మహేశ్వరరెడ్డి తెలిపారు. అవుకు, కర్నూలు, బండిమెట్ట, ముజఫర్‌నగర్‌లో ఒక్కో కేసు నమోదు కాగా కర్నూలు మండల పరిధిలోని వెంగన్నబావి గ్రామంలో ఇద్దరు పిల్లలకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ జరిగింది. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు జిల్లాలో 23 కొవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నట్లు జిల్లా వైద్యాధికారులు వెల్లడించారు.

వైసీపీకి గుడ్‌బై..!

- అధికార పార్టీకి కోలుకోలేని దెబ్బ
- టీడీపీలో చేరిన విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి
- వైసీపీ కార్పొరేటర్ కైప పద్మలతారెడ్డి కూడా..
- అదే బాటలో మరో ఐదుగురు కార్పొరేటర్లు
- అధికార పార్టీలో అలజడి

కర్నూలు, జనవరి 11 (ఆంధ్రజ్యోతి): మరో మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. ఈ తరుణంలో అధికార పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. వైసీపీకి చెందిన కీలక నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరుతున్నారు. దీంతో అధికార పార్టీలో అలజడి చెలరేగుతోంది. ఎన్నికల నేపథ్యంలో వైసీపీ అధినేత, సీఎం జగన్ సీట్లాటకు తెర తీశారు. సీటు రాదని తెలిసిన ప్రజాప్రతినిధులు, వైసీపీలో ప్రాధాన్యత దక్కని నాయకులు రాజీనామాల పర్వానికి తెర తీశారు. తాజా పరిణామాలతో వైసీపీలో కలకలం మొదలైంది. మరోసారి టికెట్ ఆశించిన కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్‌కు జగన్ మొండి చేయి చూపారు. దీంతో ఆయన వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. 24 గంటలు కూడా గడవకనే నగరంలో ప్రముఖ విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, ఆయన కుమార్తె వైసీపీ కార్పొరేటర్ కైప పద్మలతారెడ్డి, అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధినేత కైప అశోక్ కుమార్‌రెడ్డిలు గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. అదే బాటలో మరో ఆరుగురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు ఇప్పటికే సిద్ధమయ్యారు.

టీడీపీలో చేరిన కేవీ సుబ్బారెడ్డి ఫ్యామిలీ

కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు అశోక మహిళా ఇంజనీరింగ్ కైప అశోక్ కుమార్‌రెడ్డి, కుమార్తె 17వ వార్డు వైసీపీ కార్పొరేటర్ కైప పద్మలతారెడ్డిలు వైసీపీలో కీలక నాయకులుగా కొనసాగారు. అయినప్పటికీ వారి సేవలను వైసీపీ అధిష్ఠానం గుర్తించలేకపోయింది. దీంతో ఆ పార్టీలో ఇమడలేక కేవీ సుబ్బారెడ్డి కుటుంబం టీడీపీలో చేరిపోయింది. కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ కూడా వారి చేరికను స్వాగతించారు. దీంతో నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలతో కలసి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు మంగళగిరికి చేరుకున్నారు. అక్కడ లోకేశ్‌ను కలిసి టీడీపీ కుండవాలు కప్పుకున్నారు. జిల్లాలో వైసీపీకి రాజీనామాలు.. టీడీపీలో వలసలు పెరగడంతో అధికార పార్టీ నాయకులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. వైసీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ కోసం సుబ్బారెడ్డి కుటుంబం పని చేసిందని అంటున్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కేవీ సుబ్బారెడ్డి కుమార్తె కైప పద్మలతారెడ్డి 17వ వార్డు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. డిప్యూటీ మేయర్ పదవి ఆశ చూపి నిరాశకు గురి చేశారు. ఇదిలా ఉండగా కార్పొరేటర్ పద్మలతారెడ్డి బాటలోనే మరో ఆరుగురు కార్పొరేటర్లు కూడా ఉన్నట్లు సమాచారం. వారిలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారు కూడా ఉన్నారు. వారిని ఆపేందుకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు, కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బీవై రామయ్య తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

టీడీపీలో చేరుతున్న కేవీ సుబ్బారెడ్డి

ఎంపీ సంజీవ్ బాటలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు?

జిల్లాలో రాబోయే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న తాజా ఎమ్మెల్యేలు ఒకరిద్దరు సీటు రాదని తెలిసి ఆ వైసీపీ గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమయ్యారు. అయితే అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చి టికెట్ నిరాకరిస్తే అదే రోజు రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గత ఎన్నికల్లో రాజకీయ అరంగ్రేటం చేసిన చేనేత పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సంజీవ్‌కుమార్ కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఎన్నికల్లో ఖర్చులు, సీటు కోసం రూ.కోట్లు ఖర్చు చేశాడు. తీరా ఎంపీగా గెలిచాక ఆయా ఎమ్మెల్యేల అనుమతి లేకుండా ఏ నియోజకవర్గంలోకి వెళ్లకుండా సీఎం జగన్ రాజకీయ సంకెళ్లు వేశారు. రాబోయే ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నిస్తే సీఎం జగనే కాదు సీట్లాటలో కీలకంగా వ్యవహరించే సజ్జల, మిథున్‌రెడ్డి, ధనుంజయరెడ్డి వంటి వారు కూడా కలిసేందుకు అవకాశం ఇవ్వలేదని ఎంపీ వర్గీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సమాచారం ఇవ్వకుండానే పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జిని మార్చడాన్ని సంజీవ్‌కుమార్ జీర్ణించుకోలేకపోయారు. మనస్థాపానికి గురై వైసీపీకి రాజీనామా చేశారు. ఆయనను ఆపేందుకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మేయర్ బీవై రామయ్య సహా సీనియర్ ఎమ్మెల్యే ఒకరు తీవ్ర ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇక ఎంపీ సంజీవ్‌కుమార్ బాటలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం. రేపో మాపో తాడేపల్లి ప్యాలెస్ నుంచి పిలుపు రాగానే వెళ్లి టికెట్ నిరాకరిస్తే అక్కడే రాజీనామా లేఖను ఇచ్చి వచ్చేందుకు సిద్ధమవుతున్నారట ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు. ఈ విషయం తెలిసిన వైసీపీ అధిష్ఠానం ఆ ఎమ్మెల్యేలు ఎవరు..? అనే సమాచారం రాబడుతోంది. ఇక టీడీపీలోకి వలసలు వెళ్లకుండా కట్టడి చేయాలని వైసీపీకి చెందిన కీలక నాయకులు పార్టీ అధిష్ఠానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆ పార్టీకి చెందిన పలువురు చెబుతున్నారు. ఎన్నికలు జరిగేవరకూ ఎలాగోలా టీడీపీలోకి చేరికలను అడ్డుకోవాలని వైసీపీలోని పెద్దలు జిల్లా నేతలకు సూచిస్తున్నారని సమాచారం.

సమ్మె నోటీసులకు భయపడేది లేదు

31వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

కోలాటం ఆడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 11: ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ అన్నారు. శ్రీకృష్ణదేవరాలయ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె గురువారానికి 31వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు కోలాటం ఆడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా అంగన్‌వాడీలపై ఇంత నిర్బంధాన్ని ప్రయోగించలేదని అన్నారు. అక్కచెల్లెమ్మలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ అక్క వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎంఎస్‌కేల ద్వారా అంగన్‌వాడీ సెంటర్లను నడపడం అసాధ్యమన్నారు. గత ప్రభుత్వాలకంటే జగన్ ప్రభుత్వమే అంగన్‌వాడీలను విపరీతమైన ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటమ్మ, సోమశ్వరి, ఉషా, వెంకమ్మ, కరుణమ్మ రేణుకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దిగజారిన స్వచ్ఛ ర్యాంక్

- 2 నుంచి 5కు వచ్చిన కర్నూలు
- దేశవ్యాప్తంగా 32వ స్థానం

కర్నూలు(న్యూసిటీ), జనవరి 11: కర్నూలు నగర పాలక సంస్థను 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి ర్యాంకు తీసుకు రావాలని అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఎన్నో అవస్థలు పడ్డారు. నగరవాసుల నుంచి బలవంతంగా స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇప్పించినా రాష్ట్ర వ్యాప్తంగా రెండు స్థానాలు దిగజారి ఐదో ర్యాంకుతో కర్నూలు నగరం సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక దేశవ్యాప్తంగా 32వ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం జూలై ఒకటో తేదీ నుంచి స్వచ్ఛసర్వేక్షణ్ ఫీడ్‌బ్యాక్ ప్రారంభించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది కార్యాలయంలోని ఉద్యోగులతోపాటు వారి బంధువులు, స్నేహితులతో స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్‌ను చేయించారు. నగర పాలక సంస్థ పరిధిలోని 52 వార్డులలో పారిశుధ్యం మెరుగుపడిందని ఫోన్ నెంబరును లాగిన్ చేసి ఆ నెంబరుకు ఓటీపీ రావడంతో దానిని సబ్మిట్ చేసి స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్ చేశారు. 2022 సంవత్సరంలో నగర ప్రజల సహకారంతో కర్నూలు దేశవ్యాప్తంగా 179 నుంచి 55వ స్థాయి, రాష్ట్ర వ్యాప్తంగా 2వ స్థాయికి చేరింది. అయితే ప్రస్తుతం 2023 సంవత్సరానికి మొదటి స్థాయి రావాలని అధికారులు శ్రమించారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 55 నుంచి 32కి, రాష్ట్ర వ్యాప్తంగా 2 నుంచి 5వ స్థానానికి వెళ్లింది. 1,50,000 మందితో ఫీడ్ బ్యాక్ చేయిస్తే మొదటి ర్యాంకు వస్తుందని అధికారులు అంచనా వేశారు. కానీ ఫలితం మాత్రం మరోలా వచ్చింది.

వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనం

సమావేశంలో మాట్లాడుతున్న బీటీ నాయుడు ,మీనాక్షినాయుడు ,తిక్కారెడ్డి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు

కోసిగి, జనవరి 11: వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనమైందని ఇసుక, గ్రానైట్, మైనింగ్ పేరుతో వైసీపీ నాయకులు రూ.లక్షల కోట్ల దోపిడీ చేశారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. గురువారం జుమాలదిన్నెలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన టీడీపీ అధినేత పత్తికొండలో రా కదలిరా బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు. ఈ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. టీడీపీ పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి జగన్ అందర్నీ ముంచేశాడని విమర్శించారు. ప్రభుత్వ వేధింపులతో ఎన్నో కంపెనీలు పారిపోయాయని ఆరోపించారు. యువత భవిష్యత్తుకు టీడీపీ గ్యారెంటీ అని టీడీపీ-జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే బాబు రావాలన్నారు.

మాతృమూర్తి స్వరూపమే జగన్మాత

- భక్తులను ఆదుకోవడానికే విభిన్న అవతారాలు
- ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

కర్నూలు(కల్చరల్), జనవరి 11: మాతృమూర్తి స్వరూపమే జగన్మాత అని, తనను కొలిచే భక్తులను రక్షించేందుకు విభిన్న అవతారాలు దాలుస్తుందని ప్రముఖ ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. యువ ప్రజా నాయకుడు టీజీ భరత్ ఆధ్వర్యంలో, నగరంలోని ఎస్ఏపీ క్యాంపులోని టీజీ వెంకటేశ్ అవుట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చాగంటి కోటేశ్వరరావు ప్రవచన బోధనల కార్యక్రమంలో రెండో రోజు గురువారం ఆయన 'జగన్మాత వైభవం' అనే అంశంపై ఆయన ప్రవచన బోధన చేశారు. సృష్టిలో సమస్త ప్రాణులకు జగన్మాత తల్లిరూపంలో కాపాడుతోందని, పరమ భాగవతాదులకు ఇబ్బందులు కలిగినప్పుడు ఆమె అనేక రూపాల్లో వచ్చి రక్షించిందని చెప్పారు. విశాలాక్షి, కామాక్షి, కనకదుర్గ ఇలా ఎన్ని పేర్లతో అవతారాలు దాల్చినా అవన్నీ లోక రక్షణకే అని పలు ఉదాహరణల మధ్య వివరించారు. భగవంతుడు, అమ్మవారు వేరు కాదని, దేవుడు శివుడు రూపంలో ఉంటే ఆమె పార్వతిగా, విష్ణురూపంలో ఉంటే లక్ష్మిగా, బ్రహ్మ రూపంలో ఉంటే సరస్వతిగా భగవంతుని వెంటే తానై నిలుస్తుందని చెప్పారు. భగవంతుడు దాల్చే వివిధ అవతారాలతోపాటు అమ్మవారి అవతారాలు కూడా నిరూపణ అయి, అది లోకానికి మేలు చేస్తుందని అన్నారు. పురుషుడు ఎంత గొప్పవాడైనా భార్య లేనిదే పుణ్యం సంపాదించుకోలేడని, దాంపత్య జీవితంలో భార్యాభర్తలు శరీరాలు వేరే కానీ మనసులు ఒక్కటై ఉంటాయని చెప్పారు. తల్లి బిడ్డ నుంచి ఏమీ ఆశించకుండా ఎలా ప్రేమను పంచుతుందో శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు కూడా భక్తులైన తన పిల్లలను ప్రేమిస్తుందని, అమ్మవారు మాతృ మూర్తికి సమానమని చెప్పారు. జగన్మాతను ఆరాధించిన ఆదిశంకరాచార్యులు, భక్తపోతన, కాళిదాసు వంటి వారు రాసిన పద్యాలను వాటి అర్థాలను వివరించారు. అలాగే దేవీ భాగవతంలో అమ్మవారి గురించి వర్ణించిన విధానాన్ని భక్తులకు సోదాహరణల మధ్య తెలియజేశారు.

చాగంటి వారు అనుమతిస్తే కర్నూలులో ఆశ్రమం కట్టిస్తాం

ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం ప్రారంభానికి ముందు యువ నాయకుడు టీజీ భరత్ మాట్లాడారు. చాగంటి కోటేశ్వరరావు అనుమతిస్తే ఆయనకు కర్నూలులో ఆశ్రమం కట్టిస్తామని అన్నారు. ఏడాదిలో ఒక నెలరోజులు కర్నూలులో ఉంటూ ధార్మిక ప్రవచన బోధనలు చేయాలని విన్నవించారు. ప్రవచన బోధన అనంతరం చాగంటి కోటేశ్వరరావు దంపతులను టీజీ భరత్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

- టీజీ భరత్

22న ఓటర్ల తుది జాబితా

కలెక్టర్ జి. సృజన

కర్నూలు, కలెక్టరేట్ జనవరి 11 : ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22న విడుదలచేస్తున్నట్లు కలెక్టర్ డా.జి సృజన తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో స్పెషల్ సమ్మర్ రివిజన్ 2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే యువ ఓటర్లను అత్యధికంగా కర్నూలు జిల్లాలోనే నమోదు చేశామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ స్టేషన్‌లోనే ఉండేవిధంగా చర్యలుతీసుకోమని ఈఆర్‌ఓలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఎన్నికల కమిషన్‌ఆదేశాల మేరకు ఫైనల్ ఓటర్ జాబితాలో డెత్ ఓటర్లు, అనమోలిస్ క్యారెక్టర్స్ లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్లు జాబితా సవరణకు సంబంధించి మార్పులు చేర్పులు ఉంటే నిర్దేశించిన ఫారంలో బీఎల్‌ఓలతో వెంటనే దరఖాస్తు చేయించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ మధుసూదనరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్‌కు డబ్బులు ఇవ్వొద్దు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 11: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో రెగ్యులరైజేషన్ కోసం అర్హులైన ఉద్యోగులు డబ్బులు ఇవ్వవలసిన అవ సరం లేదని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రామగిడ్డయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఏ ఉద్యోగి కూడా రెగ్యులరైజేషన్ పని నిమిత్తం కార్యాలయానికి రావలసిన అవసరం లేదని వెల్లడించారు. ఉద్యోగి పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఉన్న డ్రాయింగ్ ఆఫీసర్ వద్దనే వివరాలను అప్లోడ్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వారి అర్హత ప్రమాణాల ప్రకారం రెగ్యులరైజేషన్ చేస్తామన్నారు.

kotak® కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 27, జికెసి సి27, బంద్రకుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఇ), ముంబయి-400051.
శాఖా కార్యాలయం : #29-4-19, రహమాన్ వాటర్ ట్యాంక్ ఎదురుగా, కోదండరామిరెడ్డి స్ట్రీట్, గవర్నర్‌పేట్, విజయవాడ-520002.

అనుబంధం-IV-A (రూల్ 8(6) ను గమనించగలరు.) స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) ప్రాపిజన్లతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కొటక్ బ్యాంక్ లిమిటెడ్ ("ది సెక్యూర్డ్ క్రెడిటార్")కు తనఖా పెట్టిన / చార్జ్ చేసినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్, అధీకృత అధికారిచే 22-08-2023న స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ ఇలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే", "ఏది అక్కడ ఉంటే అదే" మరియు "ఎటువంటి ఆపలంబన లేని" ప్రాతిపదికన రుణగ్రహీత మెస్సర్స్ హరి కాటన్ ట్రేడర్స్ యజమాని శ్రీ గొల్ల హరిదాస్ యాదవ్ & మెస్సర్స్ హరి కాటన్ జిన్నింగ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ, యాజమాన్య సంస్థ, శ్రీ గొల్ల హరిదాస్ యాదవ్ మరియు ఇతరుల ద్వారా యాజమాన్య సంస్థ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి 01.01.2024 నాటికి రూ.10,15,47,021.39 ps (రూపాయలు పదికోట్ల పదిహేను లక్షల నలభై ఏడు వేల ఐదొందల ఒక్కటి మరియు ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు 02.01.2024 నుండి వర్తింపుతో తదుపరి వడ్డీలు, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు రాబట్టుకొనుటకు 30 జనవరి, 2024న ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడ్డమైనది.

అమ్మకానికి తీసుకురాబడిన ఆస్తుల వివరణ:	రిజర్వు ధర (రూపాయలలో)	ఐయానా (రూపాయలలో)
శ్రీ గొల్ల నవీన్ కుమార్ యాదవ్ మరియు శ్రీ గొల్ల నరేష్ కుమార్ యాదవ్‌కు చెందినది: దిగువ వివరాలతో కలిపి సెక్యూరిటీగా అఫర్ చేయబడినట్టి స్థిరాస్తుల పూర్తి వివరణ: షెడ్యూలు: కర్నూలు జిల్లా RD మరియు ఆదోని ఎస్ఆర్‌డిలోని ఆదోని టౌన్ మరియు మునిసిపాలిటీలోని వెంగళాపురం గ్రామంలోని 609.77 చ.గజాలు విస్తీర్ణం కలిగిన సర్వే నం.104సి లోని భూమి స్థలం తూర్పు భాగం ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: సీపీఎం పార్టీ కార్యాలయం, పశ్చిమం: ఎ మల్లిఖార్జున స్థలం, ఉత్తరం: మార్కెట్ యార్డ్ రోడ్, దక్షిణం: జీవన్‌లాన్ స్థలం. కొలతలు: EXW 64 అ.లేదా 19.50 మీటర్లు, NXS 85.75 అ.లు లేదా 26.13 మీటర్లు. విస్తీర్ణం: 609.77 చ.గజాలు. అన్ని అనుభోగాలు/దానికి సంబంధించి మామూలు హక్కులతో పాటు మరియు ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటి, భూమికి జతపరచబడినట్టి ఏదేని శాశ్వత కట్టడం లేదా భూమికి జతపరచబడినట్టి ప్లాంట్ మరియు మెషినరీ మరియు అన్ని అమరికలు మరియు ఫిక్చర్లు మరియు దానికి అని అనుబంధాలు మరియు సంబంధిత తనఖాల తేదీ నుండి/తర్వాత ఏదేని సమయంలోనైనా దానిపై స్థాపించబడిన/నిర్మించబడినట్టి భవనం మరియు కట్టడం మరియు దానిపై అన్ని భవనాలు మరియు కట్టడాలతో కలిపి ఆస్తి యావత్తు.	రూ. 1,02,15,000/- (రూపాయలు ఒక కోటి రెండు లక్షల పదిహేను వేల మాత్రమే)	రూ. 10,21,500/- (రూపాయలు పద లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందలు మాత్రమే)

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం నియమనిబంధనలు :

1. ఆస్తుల తనిఖీ : ఆసక్తి కలిగిన పార్టీలు ఆస్తులను 15.01.2024 నుండి 28.01.2024 వరకు ఉ.11.00 గం. నుండి మ.3.00 గం. మధ్యన తనిఖీ చేసుకొనవచ్చును. ఐయానా దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం: 29.01.2024న సా.5.00 గం.వరకు.
2. KMBL's ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s ఆక్షన్ టైగర్, దీని కార్యాలయం అహ్మదాబాద్, గుజరాత్-380006, హెల్ప్ లైన్ నంబర్లు శ్రీ ప్రవీణ్ కుమార్ ఫోన్ నంబర్లు 7961200515/9722778828 మరియు హెల్ప్‌లైన్ మెయిల్ ఐడి sales@AuctionTiger.net, వెబ్‌పోర్టల్ www.AuctionTiger.net ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం అమ్మకం ఉంటుంది.
3. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమిషాలలో బిడ్ చేయబడిన సందర్భంలో 5 (ఐదు) నిమిషాల కొరకు ఆలో-ఎక్స్‌టెన్షన్‌లో 30 జనవరి 2024న ఉ.11.00గం. నుండి మ.12.00 గం. వరకు వేలం అమ్మకం ఉంటుంది.
4. దాఖలు చేయబడే సంబంధిత ఆస్తుల కొరకు బిడ్ ధర అధీకృత అధికారి ("AO") ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు పైగా ఉండాలి మరియు బిడ్డరు వారి ఆఫరును INR 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) లలో తదుపరి పెంచుకొనవచ్చును.
5. ఆస్తి AO ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు తక్కువగా విక్రయించబడదు. రిజర్వు ధర కన్నా తక్కువగా కోట్ చేయబడిన బిడ్ తిరస్కరించబడుతుంది మరియు జమ చేయబడిన ఐయానా జప్తు చేయబడుతుంది.
6. గెలుపొందిన బిడ్డరు కొనుగోలు మొత్తంలో 25 శాతమును (ఇప్పటికే చెల్లించబడిన ఐయానా కలుపుకుని) ఇ-వేలం అమ్మకం కార్యవ్యవహారాలు ముగింపు అయిన 24 గంటల్లోగా చెల్లించాలి. కొనుగోలు ధరలో మిగిలిన 75 శాతం మొత్తమును బ్యాంక్ ద్వారా అమ్మకం నిర్ధారణ జరిగిన 15 (పదిహేను) రోజుల్లోగా లేదా AO విచక్షణ మేరకు వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకున్న విధంగా సదరు సొమ్ము చెల్లించబడిన కాలంలోగా కొనుగోలుదారుడు చెల్లించాలి, లేనిచో కొనుగోలుదారుచే ఇప్పటికే చెల్లించబడిన/డిపాజిట్ చేయబడిన మొత్తాలను బ్యాంక్ స్వాధీనం చేసుకొంటుంది. ఒకవేళ అత్యధిక బిడ్డర్ 24 గం.లోపు చట్టబద్ధమైన 25% మొత్తాన్ని చెల్లించకపోతే అతని బిడ్ రద్దు చేయబడుతుంది. మరియు తదుపరి అత్యధిక బిడ్డర్ ఆస్తిని కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయబడుతుంది.
7. బిడ్డర్లు వారి బిడ్డు దాఖలు చేయుటకు మరియు ప్రాసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు అమ్మకం సవివరమైన నియమనిబంధల కొరకు మరియు బిడ్ ఫారాల కొరకు సదరు వెబ్‌సైట్ www.AuctionTiger.net ను దర్శించవలసిందిగా కోరబడుతున్నారు.
8. సంబంధిత వివరాలకు తగుబిధంగా పూర్తి చేయుటకో నిర్ణీత నమూనాలో మాత్రమే బిడ్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. ఏదేని ఇతర నమూనాలో/ అసంపూర్తిగా దాఖలు చేయబడిన బిడ్లు తిరస్కరించబడతాయి.
9. KYC డాక్యుమెంట్లు అనగా 1) పాన్ కార్డ్ 2) ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్ 3) ప్రస్తుత చిరునామా రుజువు 4) చెల్లుబాటులో గల ఇ-మెయిల్ ID, 5) సంప్రదించాల్సిన నంబర్లు (మొబైల్/ల్యాండ్‌లైన్) వగైరా వంటి వాటి కాపీలు అన్ని బిడ్ ఫారాలకు జతపరచవలసి ఉంటుంది. సదరు డాక్యుమెంట్ల స్క్యాన్ కాపీలు పైన తెలిపిన ఇమెయిల్ IDకు దాఖలు చేయవలసి